ఈనాడు శ్రీకాకుళం

బుధవారం 16 ఆగస్టు 2017 | 16 పేజీలు



త్రివర్ణ పతాకంతో బాలల నృత్య ప్రదర్శన

జనవరికి 'వంశధార' పూర్తిచేద్దాం



వేదికపై వందనం చేస్తున్న మంత్రి పితాని. చిత్రంలో కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎస్పీ త్రివిక్రమ వర్మ, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే లక్ష్మీదేవి, తదితరులు

- ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పాన్ని నెరవేరుద్దాం
- సహకరించాల్సిందిగా నిర్వాసితులకు పిలుపు
- ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు
- స్వాతంత్ర్య వేడుకల వేదిక నుంచి మంత్రి పితాని హామీ

ఈనాడు – శ్రీకాకుళం

వంశధార ప్రాజెక్టును వచ్చే జనవరి నాటికి పూర్తి చేసి జలాశయాన్ని నింపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పాన్ని నెరవేరుద్దామంటూ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. నిర్వాసితుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని అభయమిచ్చారు. అంతా కలసి ప్రాజెక్టును పూర్తి చేసుకుందామని విజ్ఞాపన చేశారు. వంశధార, నాగావళి నదుల అనుసంధానానికి ప్రభుత్వం రూ. 1,055 కోట్లకు పాలనాపరమైన ఆమోదాన్ని తెలిపిందని వెల్లడించారు. మరో రెండు నెలల్లో ఈ పనులు చేపడతామని వెల్లడించారు. వ్యవసాయ (మిగతా 6వ పేజీలో)

తులగాం వద్ద ఉద్రిక్తత



- పోలీసుల పహారా నడుమ పంటపొలాల్లో పనులు
- వాహనాలను అడ్డుకున్న నిర్వాసితులు
- ప్యాకేజీ మంజూరుకాని కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్

- వివరాలు 11 లో

రోడ్డుపైనే ప్రసవం 3 లో

వాహన యజమానులకు శుభవార్త

నేటి నుంచి ఫ్యాన్సీ నంబర్ల రిజిస్ట్రేషన్

న్యూస్‌టుడే–గుజరాతీపేట(శ్రీకాకుళం)

వాహన యజమానులకు ఇది నిజంగా ఆసక్తికర అంశమే. ఏడాది కాలంగా ఫ్యాన్సీ నెంబర్లు వేలం లేక ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు ఆఫ్‌లైన్‌లో ఫ్యాన్సీ నెంబర్లు రిజర్వు చేసుకుని వాటిని పొందే సౌకర్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఒకరి కంటే ఎక్కువ మంది పోటీ పడితే వారందరినీ పిలిచి డీటీసీ కార్యాలయంలో వేలం నిర్వహించేందుకు పచ్చజెండా ఊపింది. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ చేసిన తరువాత డీలర్ల వద్ద ఫ్యాన్సీ నెంబర్లు పొందే అవకాశాన్ని రవాణా శాఖ నిలిపివేసింది. ఫలితంగా ఆ శాఖ రూ. కోట్లలో ఆదాయం కోల్పోయింది. రవాణా శాఖ (మిగతా 6వ పేజీలో)

పలాసలో కుండపోత వర్షం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ, పలాస జంట పట్టణాల్లో మంగళవారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. సుమారు గంటలకు పైగా ఏకధాటిగా కురిసిన వర్షానికి ప్రధాన కేటీ రోడ్డు పూర్తిగా జలమయమైంది. దీంతో రోడ్డు పక్కన నిలిపిన వాహనాలు సగం వరకు మునిగిపోయాయి. దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు కూడళ్లలో నీరు నిలిచిపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి, జలమయమయ్యాయి.



కె.టి. రహదారిపై వరద నీరు

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా న్యాయశాఖ ఉద్యోగ సంఘం నాయకులు

శ్రీకాకుళం(లీగల్), న్యూస్‌టుడే: జిల్లాకు వచ్చిన ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకర్‌ను కలిసిన జిల్లా న్యాయ శాఖ ఉద్యోగ సంఘం నాయకులు మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. కలిసిన వారిలో డి.ఆనందరావు, పి.జగన్నాధరావు, బి.ప్రసాదరావు, డి.నరేశ్, బి.వెంకటేశ్, గోవిందరావు, తదితరులు ఉన్నారు. ఆ సమయంలో జిల్లా జడ్జి వి.బి.నిర్మలగీతాంబ కూడా ఉన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకర్‌ను కలిసిన జిల్లా న్యాయశాఖ ఉద్యోగ సంఘం నాయకులు

బరాటం కామేశ్వరరావుకు తితిదే పురస్కారం



పురస్కారం అందుకుంటున్న కామేశ్వరరావు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరానికి చెందిన శ్రీరాఘవేంద్రస్వామి దేవాలయం ధర్మకర్త, తితిదే ధర్మప్రచార మండలి పూర్వ ఉపాధ్యక్షులు బరాటం కామేశ్వరరావుకు తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) పురస్కారం ఇచ్చి సత్కరించింది. ఈయన తితిదే ధర్మ ప్రచార మండలికి గత మూడేళ్లుగా అందించిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలకుగాను తితిదే పురస్కారంతో సత్కరించినట్లు కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం తిరుమల పరిపాలన కార్యాలయంలో తితిదే కార్యనిర్వహణాధికారి అనిల్‌కుమార్ సింఘాల్, పోలా భాస్కర్‌లు సత్కరించినట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీముఖలింగేశ్వర దర్శనం

బుధవారం వేకువజామున 5 గంటలకు సుప్రభాతసేవ, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం, ఆ సమయంలో శివపంచాయతన ఉన్న సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్నభోగం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కవాట బంధనం, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం, సాయంత్రం 5.30 గంటలకు నీరాజనం, సాయంత్రం 6 గంటల నుంచి సరస్వతీదేవి సహస్ర నామ స్తోత్ర పారాయణం, క్షీరాన్న భోగం, మంత్రపుష్పం రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

–న్యూస్‌టుడే(శ్రీముఖలింగం), జలుమూరు

అరుదైన రొయ్య... అదిరిందోయ్..!

ఎంఎన్‌పేట(వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలంలోని మంచినీళ్లపేటకు చెందిన ఓ మత్స్యకార ఇంజిన్ బోటుకు మంగళవారం అరుదైన, ఖరీదైన రొయ్యలు దొరికాయి. స్థానిక మత్స్యకారులు ఆళ్ల రొయ్యిగా వీటిని పిలుస్తారు. ఈ రకం జాతికి చెందినవి చాలా అరుదుగా లభిస్తుంటాయి. మంగళవారం తీరం నుంచి సుమారు 30 కిలోమీటర్ల లోపలికివెళ్లి వేటకు వెళ్లగా చిన్నచిన్న చేపలతో పాటు లాబ్‌స్టార్(ఆళ్ల రొయ్యి) రొయ్యిలు 20 వరకు దొరకడంతో మత్స్యకారులు ఆనందం వ్యక్తంచేశారు. ఒక్కో రొయ్యి 800 గ్రాముల నుంచి కిలో వరకు బరువుంది. స్థానిక వ్యాపారులకు వీటిని కిలో రూ.1200 నుంచి రూ.1500లకు కొనుగోలు చేశారు. బదిలీపై వెళ్లిన పలాస ఎఫ్‌డీవో శ్రావణికుమారి మాట్లాడుతూ ఆళ్ల రొయ్యిగా పిలిచే ఈ రొయ్యిని లాబ్‌స్టార్ అని పిలుస్తారన్నారు. ఇలాంటివి మత్స్యకారులకు అరుదుగా లభిస్తాయని స్టార్ హోటల్‌లో వీటికి మంచి గిరాకీ అని చెప్పారు.



మత్స్యకారులకు చిక్కిన రొయ్యలు

ప్రభుత్వ పాఠశాలలు అంటే ఏ ఒక్కరూ తమ పిల్లలను అక్కడ చేర్పించేందుకు ఏమాత్రం ఇష్టపడరు. ఎందుకంటే అక్కడ విద్యాబోధన సరిగా ఉండదు. ఉపాధ్యాయులు పాఠాలు బోధించరు అన్న అనుమానం. వాస్తవంగా చూస్తే ప్రైవేటు పాఠశాలల కన్నా, ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని సౌకర్యాలతో పాటు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారు. అయినా ఇక్కడ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటుంది. కాని, సోంపేట మండలంలోని కర్తలిపాలెం ప్రాథమిక పాఠశాల పరిస్థితి దీనికి భిన్నం. ఇక్కడ ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయడమే కాక, గ్రామస్థులను తమతో కలుపుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. విద్యార్థుల బంగరుభవితకు బాటలు వేస్తున్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగింది.



చిత్తశుద్ధి... సమష్టితత్వంతోనే అభివృద్ధి

ఆధునిక బోధనా పద్ధతులతో అవగాహన
నిధులందిస్తూ భాగస్వాములవుతున్న గ్రామస్థులు
'ఆదర్శ' పథంలో కర్తలిపాలెం స్కూలు

న్యూస్‌టుడే, సోంపేట: ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యాన్ని గుర్తించిన కర్తలిపాలెం గ్రామస్థులు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడంతో ఆ పాఠశాల జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది. విభిన్న కారణాల వల్ల తన ఉనికిని కోల్పోయే పరిస్థితి నెలకొన్న ఈ పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం గమనార్హం. దీనికి కారణం ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ గ్రామస్థులను పాఠశాల వ్యవహారాల్లో భాగస్వాములను చేస్తుండడంతో ప్రస్తుతం సత్ఫలితాలొస్తున్నాయి. సోంపేట మండలంలోని కర్తలిపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థులను కాన్వెంటు చదువులకు దూరం చేశారు. తరగతికొక ఉపాధ్యాయుడు ఉండడమే కాక, బోధన, పాఠశాల నిర్వహణ బాగుండడంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపే మొగ్గుచూపుతున్నారు. పిల్లల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఉపాధ్యాయులంతా ఉత్సాహంగా పనిచేస్తూ బోధన, బోధనేతర కార్యక్రమాలతో విద్యార్థులను ఆకట్టుకుంటున్నారు.



విద్యార్థులకు సమకాలీన అంశాలపై అవగాహన సదస్సు

చదువుతో పాటు సామాజిక బాధ్యత

విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా చదువుతో పాటు సామాజిక అంశాలపైనా స్పందించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపడుతున్నారు. వారానికి రెండురోజుల పాటు వనం..మనం, స్వచ్ఛభారత్, మంచినీటి ప్రాధాన్యం వంటి అంశాలపై అవగాహన కలిగిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సామాజిక బాధ్యతగా పాఠశాల ఆవరణతో పాటు వీధుల్లో శ్రమదానం చేస్తూ పరిసరాలను మెరుగుపర్చేందుకు వీలుగా ఉపాధ్యాయులు చర్యలు చేపడుతున్నారు. ఒక్క పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దేందుకు వీలుగా క్విజ్, వ్యాసరచన, భాషాపరమైన పోటీలను నిర్వహిస్తూ వారి ప్రతిభకు మెరుగులుదిద్దుతున్నారు. మానసిక, శారీరక వికాసానికి వీలుగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ సాయంత్రం పూట విద్యార్థులంతా మైదానంలోనే ఉండేలా చర్యలు చేపడుతున్నారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ బోధన, ఇతర అంశాలపై చూపుతున్న శ్రద్ధ వల్ల పాఠశాల స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి.

పోటీ పరీక్షలకు సిద్ధంచేస్తూ..

పాఠశాలలో ప్రతీ శనివారం క్విజ్ పోటీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రాథమిక స్థాయి నుంచే వివిధ పోటీ పరీక్షలకు సమాయత్తం చేస్తున్నారు. మోడల్ స్కూలు ప్రవేశపరీక్షలో కర్తలిపాలెం పాఠశాల నుంచి ఈ ఏడాది 12మంది విద్యార్థులు ఎంపికవగా ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు నవోదయ, ఇతర పాఠశాలల ప్రవేశపరీక్షలు రాసి మరికొందరు ఎంపిక కావడం గమనార్హం. మూడేళ్లలో సోంపేట మోడల్ స్కూల్‌లో కర్తలిపాలెంకు చెందిన విద్యార్థులు 24 మంది ఎంపికయ్యారంటే ఉపాధ్యాయుల కృషి ఏస్థాయిలో ఉందో అర్థంచేసుకోవచ్చు. వారంతపు పరీక్షల నిర్వహణ, సమకాలీన అంశాలపై అవగాహన కలిగించే చర్యలతో ఉపాధ్యాయబృందం ప్రభుత్వ పాఠశాలపై ఉన్న చెడు అభిప్రాయాన్ని తొలగించేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నారు.

పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం

పాఠశాల అభివృద్ధిలో స్థానికులను భాగస్థులను చేస్తూ ఆధునిక బోధనకు అనుగుణంగా తీర్చిదిద్దారు. ఇక్కడ ఐదోతరగతి వరకు చదివి మోడల్‌స్కూల్, ఇతర పాఠశాలల్లో చేరిన విద్యార్థులు రూ.30వేలు ఖర్చుచేసి ఎల్‌ఈడీ, ప్రింటర్, మెగాఫోన్‌లను పాఠశాలకు సమకూర్చారు. గ్రామానికి చెందిన తిరుమలరావు రూ.15వేలతో కంప్యూటర్ సీపీయూ సమకూర్చగా, ఎం.బాబూరావు అనే వ్యక్తి ప్రొజెక్టర్ కొనుగోలు కోసం రూ.15వేలు సమకూర్చారు. స్థానికులు పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలకు కొంతమేర నిధులను అందజేస్తున్నారు. వివిధ వర్గాల ప్రతినిధులు సమకూర్చిన పరికరాలతో ఆధునిక విద్యాబోధన సాగిస్తూ పోటీ ప్రపంచానికి దీటుగా విద్యార్థులను తయారుచేసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారు.



కర్తలిపాలెం ఆదర్శ ప్రాథమిక పాఠశాల

బోధన, బోధనేతర కార్యక్రమాల్లో కొత్త ఒరవడి

పాఠశాల అభివృద్ధిలో గ్రామస్థులు సైతం భాగస్థులవడంతో విభిన్న కార్యక్రమాలతో పాఠాలు బోధించేందుకు ఉపాధ్యాయులంతా ప్రయత్నిస్తున్నాం. యాంత్రిక బోధన కాకుండా మారుతున్న పరిస్థితులను విద్యార్థికి తెలిపేలా చర్యలు తీసుకుంటున్నాం. రోజూ సాయంత్రం పూట కొంతసేపు బోధనేతర కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయడం, వారానికోసారి క్విజ్, ఇతర పోటీలు నిర్వహించడంతో ఎక్కడ ఏ పోటీలు జరిగినా ఈ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే విజేతలుగా నిలుస్తున్నారు. మూస పద్ధతిలో కాకుండా ఒత్తిడి లేకుండా ఆడుతూ, పాడుతూ అన్నివిషయాలు నేర్చుకొనేలా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది.

-వై.దాలిబందు, ఉపాధ్యాయుడు, కర్తలిపాలెం

అందరి సహకారంతోనే సాధ్యం

పాఠశాల అభివృద్ధిలో అందరూ తమవంతు సాయమందజేస్తున్నారు. ఉపాధ్యాయుల సమష్టి కృషి సత్ఫలితాలనిస్తుంది. ఆధునిక బోధనకు అవసరమయ్యేలా కంప్యూటర్, ఇతర పరికరాలను విద్యార్థులు, గ్రామస్థులు సమకూర్చారు. నెలకోసారి విధిగా ఎస్.ఎం.సి. సమావేశం నిర్వహించడంతో తల్లిదండ్రులను, గ్రామస్థులను పాఠశాలలో భాగస్థులను చేస్తున్నాం. అందరి సహకారం ఉంటే ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టంగా తీర్చిదిద్దొచ్చు.

-పి.గడ్డయ్య, ప్రధానోపాధ్యాయుడు, కర్తలిపాలెం



సందీప్ మృతదేహం

గల్లంతైన సందీప్ మృతదేహం లభ్యం

నువ్వలరేవు, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : నువ్వలరేవు ఉప్పుటేరులో స్నానానికి వెళ్లి సోమవారం గల్లంతైన విద్యార్థి మువ్వల సందీప్(14) మృతదేహం మంగళవారం సంఘటన సమీపంలో లభ్యమైంది. దీనికి సంబంధించి పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. ఉదయం స్థానికులు ఉప్పుటేరు వైపు వెళ్తుండగా గల్లంతైన సమీపంలో సందీప్ మృతదేహం చేరినట్లు గుర్తించారు. దీంతో సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు, మండల రెవెన్యూ అధికారులు సందీప్ మృతదేహం వద్ద చేరుకున్నారు. ఏఎస్సై భాస్కరరావు ఆధ్వర్యంలో శవపంచనామా చేసి పలాస సామాజిక ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. మంగుళూరులోని సందీప్ తల్లిదండ్రులు మువ్వల రామారావు, తులసమ్మ ఉదయానికే స్వగ్రామం చేరుకున్నారు. సందీప్ మృతదేహం చూసి తల్లిదండ్రులు రోధించడం అందరినీ కంటతడి పెట్టించింది. ఈ సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై చెప్పారు. సర్పంచి బెహరా ధర్మారావు, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్, హేమ, ఆనంద్, వీఆర్వోలు, కార్యదర్శి ఉన్నారు.

వచ్చే నెల 15న అఖిల భారత ఓబీసీ సదస్సు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో వచ్చే నెల 15న విశాఖపట్నంలోని మధురవాడ శిల్పారామంలో అఖిల భారత ఓబీసీ సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం నగరంలోని ఓ హోటల్‌లో జిల్లా శిష్టకరణ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల్ కమిషన్ సిఫార్సును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా శిష్టకరణ సంఘం నాయకులు బి.మల్లేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, శర్మ, ఎస్.కృష్ణ, రగు,శ్రీరాంకుమార్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే ప్రసవం..

పాలకొండ, న్యూస్‌టుడే : అదో మారుమూల గిరిజన ప్రాంతం. రహదారి సౌకర్యంలేని ఆ గ్రామానికి చెందిన నిండు చూలాలకు మంగళవారం పురిటినొప్పులు రావడంతో బంధువులు డోలీ కట్టి ఆసుపత్రికి తీసుకొస్తున్న సమయంలో నొప్పులు రావడంతో రహదారిపైనే ప్రసవించింది. గ్రామస్థులు తెలియజేసిన వివరాల మేరకు...శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన పల్లె అబలసింగి గ్రామం. గ్రామానికి నడిచి వెళ్లేందుకు కూడా సరైన రహదారి కూడా లేదు. మంగళవారం గ్రామానికి చెందిన ఎ.రాధకు పురిటినొప్పులు రావడంతో ఆమె కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఆమెను ఆసుపత్రికి తరలిచేందుకు డోలీ కట్టి బయలు దేరారు. ఈలోగా 108 వాహనానికి సమాచారం అందించారు. సీతంపేట మండలం అడ్డంగి రహదారి వద్దకు రాగానే ఆమెకు నొప్పులు ఎక్కువవ్వడంతో రోడ్డుపైన ఆగారు. ఏలోపు 108 వాహనం ఎదురైంది. సరిగ్గా అప్పుడే నొప్పులు అధికం అవ్వడంతో 108 ఈఎంటీ అత్యవసర చికిత్స అందించి రహదారి పక్కనే ప్రసవం చేశారు. రాధ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లిబిడ్డలను సీతంపేట ఆసుపత్రికి తీసుకొచ్చి చేర్పించారు.



రహదారిపైనే ప్రసవించిన బిడ్డతో 108 సిబ్బంది

అత్తాకోడళ్ల మధ్య వాగ్వాదం
తోపులాటలో అత్త మృతి

కొత్తూరు, న్యూస్‌టుడే: అత్తాకోడళ్ల మధ్య జరిగిన వాగ్వాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మంగళవారం కొత్తూరు ఎస్సీ కాలనీలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సీ కాలనీకి చెందిన సీహెచ్.అమ్మన్న(69), శకుంతల అత్తాకోడళ్లు. ఓ విషయంలో సోమవారం రాత్రి ఘర్షణ పడ్డారు. మాటామాట పెరిగి ఓ స్థాయిలో ఒకరినొకరు కొట్టుకునే వరకు వచ్చింది. ఈక్రమంలో అత్తను కోడలు నెట్టడంతో కిందపడింది. తీవ్ర గాయాలైన ఆమె స్థానికులు చికిత్స నిమిత్తం కొత్తూరు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె చనిపోయింది. మృతురాలి భర్త కరువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఘటనా స్థలాన్ని సీఐ సూరినాయుడు పరిశీలించి వివరాలు సేకరించారు.

చికెన్ ధరలు బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 85; డ్రెస్డ్: 125; స్కిన్‌లెస్: 145; వెన్‌కాబ్: లైవ్: 87; డ్రెస్డ్: 122; స్కిన్‌లెస్: 144, సుగుణ: లైవ్ 90; డ్రెస్డ్: 131; స్కిన్‌లెస్: 153.

ఇచ్ఛాపురం

వృద్ధుడి ఆత్మహత్య

పలాసపురం (సోంపేట), న్యూస్‌టుడే: పలాసపురం పంచాయతీ లక్కవరం గ్రామానికి చెందిన 60ఏళ్ల వృద్ధుడు ఇప్పిలి వాసుదేవు విషగుళికలు తినడంతో మంగళవారం మృత్యువాతపడ్డాడు. కడుపునొప్పి, ఇతర అనారోగ్య పరిస్థితులను తట్టుకోలేక రెండ్రోజుల క్రితం ఆయన ఆత్మహత్యకు పాల్పడి విష గుళికలు తీసుకున్నాడు. కుటుంబసభ్యులు వెంటనే సోంపేట సామాజిక ఆసుపత్రికి తీసుకురాగా పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మరణించాడని సోంపేట హెచ్‌సీ మహేష్ తెలిపారు.

సోంపేట హైస్కూల్‌ని సందర్శించిన గోడవెల్లి

సోంపేట, న్యూస్‌టుడే: భారతీయ స్టేట్‌బ్యాంకులో డీజీహెచ్‌గా అత్యున్నత ఉద్యోగం చేసి పదవీవిరమణ చేసిన గోడవెల్లి జగన్నాధరావు తాను చదువుకున్న పాఠశాలను సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు. 1949లో సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి మొదటి బ్యాచ్ విద్యార్థి అయిన గోడవెల్లి జగన్నాథరావు ఇటీవలనే పాఠశాలకు రూ.1.5 లక్షల విలువైన బోరుబావి, ఇతర పరికరాలు సమకూర్చారు.

మదినిండా... జెండా పండుగ



ఇచ్ఛాపురం న్యాయస్థానం ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ చేసిన న్యాయమూర్తి మణి



ఇచ్ఛాపురం స్వర్ణభారతి ఆవరణలో వివిధ సంఘాల ప్రతినిధులతో పతాకావిష్కరణ చేస్తున్న తులసీదాసు



కంచిలిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి



కవిటిలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ కిరణకుమారి



జాతీయ పతాకాన్ని అందిస్తున్న పీఈటీల సంఘ అధ్యక్షులు కృష్ణయ్య



ఇచ్ఛాపురం మాజీ సైనికోద్యోగులను సత్కరించిన డా.గోవిందరెడ్డి

కవిటి, న్యూస్‌టుడే : దేశం కోసం అశువులు బాసిన మహనీయుల స్ఫూర్తితో ముందడుగు వేద్దామని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా. బెందాళం అశోక్ అన్నారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే పతాకావిష్కరణ చేశారు. జడ్పీటీసీ సభ్యులు రమేష్, సర్పంచి శేఖర్, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



సోంపేట రెవెన్యూ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే అశోక్

న్యూస్‌టుడే, సోంపేట: సోంపేట మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి, ట్రాన్స్‌కో కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, పోలీసుస్టేషన్, పోస్టాఫీసు, కోర్టు ప్రాంగణాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో న్యాయమూర్తి ఎస్.మణి జాతీయపతాకావిష్కరణ చేయగా, న్యాయవాదులు పాల్గొన్నారు. పురపాలకసంఘ కార్యాలయంలోనూ, పురపాలకసంఘం బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికా విద్యాలయం, బెల్లుపడ ప్రాథమిక పాఠశాల, పురుషోత్తపురం ఉన్నత పాఠశాలల్లో పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి జెండా ఆవిష్కరించారు. కమిషనరు పి.రవిబాబు, పలువురు కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎం.ఎస్.పల్లి, మఖరాంపురం, పెద్దశ్రీరాంపురం(కంచిలి), న్యూస్‌టుడే : మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాంప్రసాద్ జిల్లుండ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేపట్టారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ లోలాక్షి జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టగా, పీఏసీఎస్ కార్యాలయం వద్ద శోభన్ జెండా ఆవిష్కరణ చేపట్టారు. కంచిలి పంచాయతీ భవనం వద్ద పంచాయతీ కార్యదర్శి వెంకయ్య ఆధ్వర్యంలో ఉప సర్పంచి కె.ఈశ్వరరావు జాతీయ జెండా ఎగురవేశారు.

గాంధీపార్కు (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: చేత జాతీయపతాకాన్ని ధరించి, ఓ క్రమపద్ధతిలో విద్యార్థులు సాగించిన పరుగు అందరినీ ఆకర్షించింది. మంగళవారం ఇచ్ఛాపురం బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఇండియన్ ఫైట్ స్కూల్(కుంగ్-ఫూ) సంస్థ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సంస్థ శిక్షకులు కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం పీఈటీల సంఘం అధ్యక్షులు బత్తిన కృష్ణయ్య, యూటీఎఫ్ అధ్యక్షులు బి.సూర్యనారాయణ చేతులమీదుగా జాతీయపతాకాన్ని స్వీకరించి, దానికి గౌరవవందనం చేసిన విద్యార్థులు చాణక్య, వి.రత్నం, జనార్ధనరెడ్డి ఆసుపత్రి రోడ్డు నుంచి బస్టాండు, బజారు కూడలి, దాసన్నపేట, రథం వీధి, పంజావీధి మీదుగా పాఠశాలకు చేరుకున్నారు. వారిని పీఈటీలు మోహన్, రఘు, సూరి అభినందించారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: దేశభద్రత, సమగ్రతల కోసం సైనికులు చేస్తున్న కృషి నిరుపమానమని, వారి విశ్రాంతి దశలో సామాజిక తోడ్పాటు అవసరమని స్థానిక భవానీ నర్సింగ్‌హోమ్ వైద్యులు డా.కొంతాల గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం మాజీ సైనికోద్యోగులను శాలువలతో ఘనంగా సత్కరించారు. సంఘం అధ్యక్షులు బి.ఎల్.నారాయణ, గోపాలరెడ్డి, బి.పాపారావు, ప్రసాద్, డీఎన్ బెహర తదితరులు పాల్గొని, డా.గోవిందరెడ్డిని అభినందించారు.

ఎం.ఎస్.పల్లి(కంచిలి), న్యూస్‌టుడే : ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి మల్లేశ్వరమ్మ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయజెండాను ఆవిష్కరించి జెండావందనం చేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సోంపేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీమంత్రి దివంగత సర్దార్ గౌతు లచ్చన్నకు భాజపా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. భాజపా జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి బీన వంశీ ఆధ్వర్యంలో సామాజిక ఆసుపత్రి పరిధిలోని లచ్చన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.

సోంపేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య ఫలాలు సామాన్యులకు అందినప్పుడే దానికి సార్థకత చేకూరుతుందని, ఈవిషయంలో అన్నివర్గాల ప్రతినిధులు సహకరించాల్సిన అవసరం ఉందని ఆరో అదనపు జిల్లాజడ్జి డి.రాములు సూచించారు. మంగళవారం సోంపేట కోర్టుల ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం.సునీల్‌కుమార్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



రాజపురం ఆదర్శ పాఠశాలలో సాంస్కృతిక ప్రదర్శన

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు



బెలగాంలో జాతీయనాయకుల వేషధారణలో విద్యార్థులు



రాజపురంలో విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కవిటి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ బి.కిరణకుమారి జెండా ఎగురవేశారు.

భారతమాతకు విశేష పూజలు

కపాసుకుద్ది (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవ వేళ కపాసుకుద్దిలో మంగళవారం భారతమాతకు విశేష పూజలు చేపట్టారు. ఉదయం భారతమాతను ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళలంతా విశేష పూజలు, హోమాలు, అర్చనలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే :అమీన్‌సాహెబ్‌పేటలో అక్కడ యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేతాజీ విగ్రహాన్ని వారు ప్రారంభించి యువతను ఎస్సై చిన్నమనాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజు, తులసీదాసు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: మంగళవారం చిన్నబజారు వీధి మండపం వద్ద జాతీయపతాకాన్ని ఆవిష్కరించే కార్యక్రమాన్ని రూరల్ ఎస్సై ఎం.చిన్నమనాయుడు ద్వారా నిర్వహించారు. ఇందులోపాల్గొన్న ఉపతహసీల్దార్లు మురళీకృష్ణ, గురుప్రసాద్ చేతులమీదుగా నిరుపేదలకు బియ్యం, వస్త్రాలు, నగదును అందించారు. గ్రామపెద్దలు వారిని అభినందించారు.



ఈదుపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సైకిళ్లను అందిస్తున్న జడ్పీటీసీ సభ్యులు లింగరాజురెడ్డి



లొద్దపుట్టిలో నిరుపేద ఉత్తమ విద్యార్థికి కంప్యూటర్‌ను జడ్పీటీసీ సభ్యుని ద్వారా అందిస్తున్న కృష్ణమూర్తి మాస్టారు



కంచిలి జే.ఎంజే పాఠశాలలో విద్యార్థుల నృత్యప్రదర్శనలు

ఇచ్ఛాపురం

శ్రీకృష్ణుడిగా వెంకటేశ్వరుడు

సోంపేట: సోంపేట వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. తిది, నక్షత్రం నేపథ్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా వైభవ వెంకటేశ్వరుడు శ్రీకృష్ణుడిగా భక్తులను అలరింపజేశారు. కృష్ణావతారంలో స్వామికి విశేషపూజలు, అర్చనలు, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ జరిగింది. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత, విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. మధ్యాహ్నం గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాల్లో వివిధ మండలాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శ్రీపెద్ద జగన్నాథస్వామి దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. రోహిణి నక్షత్రం ఉన్న రోజునే శ్రీకృష్ణ జయంతిని నిర్వహించడం సంప్రదాయం. ఆ ప్రకారం ఉదయం శ్రీవేణుగోపాలస్వామివారికి పాలు, పంచామృతాభిషేకాలను నిర్వహించారు.

తెరపై సినిమాలు

ఇచ్ఛాపురం : ఎల్‌మాక్స్ సినిమా(శ్రీమణికంఠ), జయజానకి నాయక, పూర్ణ - నేనే రాజు నేనే మంత్రి **సోంపేట** : శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి, శివ - లై **కవిటి** : మహలక్ష్మి - నేనే రాజు నేనే మంత్రి, అశోక్ - లై

-న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ప్రతిభావంతులకు పురస్కారాలు

ఇచ్ఛాపురం : శ్రీకాకుళం జిల్లాకేంద్రంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పితాని సత్యనారాయణ చేతులమీదుగా నియోజకవర్గంలోని పలువురు అధికారులు, సిబ్బంది ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జడ్పీ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మీ, శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, కలెక్టర్ ధనంజయరెడ్డి, సంయుక్త కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్పీ త్రివిక్రమవర్మ తదితరులు పాల్గొన్నారు.



జె.మీనబాబు, ఎఫ్‌ఎస్వో, బారువా సెక్షన్ (సామాజిక అటవీశాఖ)



ఎం.నీలమ్మ, గ్రంథాలయ అధికారి, బారువ



సీహెచ్.భూలోక, మహిళా ఆరోగ్య కార్యకర్త, ఎస్‌సీజీఎస్ పురం, కవిటి



టి.రఘు, ఫార్మాసిస్టు, సీఎస్‌సీ, సోంపేట



ఎం.గణపతి, సీఎస్‌డీటీ, ఇచ్ఛాపురం (డీఎస్వో కార్యాలయం)



మంత్రి పితాని సత్యన్నారాయణ నుంచి పురస్కారాన్ని అందుకుంటున్న డి.రామ్మోహన్‌రావు, తహసీల్దార్, కంచిలి

తవిటయ్య సేవలు ప్రశంసనీయం

సోంపేట, న్యూస్‌టుడే: వ్యాయామ ఉపాధ్యాయుడిగా విశేష సేవలందిస్తున్న తవిటయ్య మాస్టారు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎంపీపీ, జడ్పీటీసీ చిత్రాడ శ్రీనివాసరావు, సూరాడ చంద్రమోహన్, సోంపేట సర్పంచి చిత్రాడ నాగరత్నంశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం సోంపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి.జోగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు తవిటయ్య మాస్టారుని ఘనంగా సన్మానించి విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆంధ్ర యూనివర్సిటీ దూరవిద్య డైరెక్టర్ పేకల రుషికేశ్వరరావు, ప్రముఖ వైద్యుడు పి.రమేష్‌కుమార్, వివిధ స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

కంచిలి, న్యూస్‌టుడే : విధుల్లో తాము చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. మంగళవారం ఉత్తమ వార్డెన్‌గా ఎంపికైన కంచిలి బీసీ బాలుర వసతిగృహ అధికారి ప్రసాదరావును స్థానికులు ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు ఎస్.రామకృష్ణ, ఎస్.సోమేశ్వరరావు, జగదీష్ పట్నాయక్, విద్యార్థులు, పాల్గొన్నారు.

అలరించిన ప్రదర్శనలు.. ఆకట్టుకున్న విన్యాసాలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రాంతాలలో నిర్వహించిన విద్యార్థుల విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు పి.తవిటయ్య ఆధ్వర్యంలో బాలలు అద్భుత విన్యాసాలు, దేశభక్తి ప్రదర్శనలతో అలరించారు. సంస్కారభారతి, రవీంద్రభారతి, వివేకానంద శిశుమందిర్, రాజాం కస్తూరిభాగాంధీ పాఠశాల బాలికల ప్రదర్శనలు, విన్యాసాలు, దేశభక్తిని ప్రేరేపించే ఇతర కార్యక్రమాలు చూపరులను కట్టిపడేశాయి. జాతీయ జెండా ప్రాధాన్యాన్ని వివరిస్తూ విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు అందరినీ అలరించాయి.

న్యూస్‌టుడే- సోంపేట



దేశభక్తిని చాటుతూ సోంపేట హైస్కూలు విద్యార్థుల విన్యాసం



దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు



కస్తూర్బాగాంధీ బాలికల అద్భుత విన్యాసాలు



ప్రదర్శనలతో ఆకట్టుకున్న సోంపేట సంస్కారభారతి విద్యార్థులు



సోంపేటలో ఆకట్టుకున్న బాలల విన్యాసాలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కంచిలి, న్యూస్‌టుడే: కంచిలి ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలోని వేర్వేరు కార్యాలయ భవనాలను కలుపుతూ రోడ్డు నిర్మాణాలు చేపట్టేందుకు వీలుగా అభివృద్ధి పనులకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.కురయ్య, ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి శంకుస్థాపన పనులు చేపట్టారు. మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధి ఏపీవో వాసునాయుడు, ఎంపీటీసీ మురళీమోహన్, ఇప్పిలి కృష్ణారావు, ఎం.కేశవరావు, ఎస్.కామేశ్వరరావు, కె.ఈశ్వరరావు, దాలయ్య, తదితర నాయకులు, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు. రహదారి నిర్మాణాలకురూ.10లక్షలు ఉపాధి నిధులు మంజూరైనట్టు తెలియజేశారు.



రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ లోలాక్షి, ఏఎంసీ ఛైర్మన్ కురయ్య తదితరులు

ఉద్దానం ప్రజల మనోభావాలు దెబ్బతీయొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

రామయ్యపుట్టుగ (కవిటి) న్యూస్‌టుడే : ఉద్దానం కిడ్నీ వ్యాధులపై విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రధానాచార్యులు డి.యు.బాబు బహిర్గతం చేసిన నివేదిక ఇక్కడ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్యే అశోక్ అన్నారు. ఈ నివేదిక వల్ల ఉద్దానం ప్రజలకు, కిడ్నీ వ్యాధిగ్రస్థులకు ఎంతవరకు మేలు జరుగుతుందో తెలియదు గానీ ఆర్థిక మూలాలను దెబ్బతీసేలా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీ నాయకులు జడ్పీటీసీ సభ్యులు బి.రమేష్, ముఖ్యనాయకులతో కలసి మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఆచార్య బాబు ఉద్దానం కిడ్నీ వ్యాధులకు సంబంధించి అధ్యయనం ద్వారా ఏ కొత్త విషయాన్ని తెలుసుకున్నా దాన్ని భారత వైద్య పరిశోధనామండలి దృష్టికి తీసుకువెళ్లకుండా ఏకపక్షంగా బయటకు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. డా.బాబు అతని బృందసభ్యులు ప్రధానంగా గుర్తించాల్సిన అంశం ఏమిటంటే స్థానికంగా ఉత్పత్తి అవుతున్న కొబ్బరి, పనస, మునగ పంటలను ఇక్కడి ప్రజలు పెద్దగా ఉపయోగించరని 90శాతం పైగా ఉత్పత్తులు ఒడిశా, పశ్చిమబంగా, ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్న విషయాన్ని ఎందుకు విస్మరించారన్నారు. అదే సమయంలో కుందేళ్లు, ఎలుకలు ఇతర అంశాలపై ఎప్పుడు, ఎక్కడ పరిశోధనలు చేశారో చెప్పాలని కోరారు. అసలే నైరాశ్యంలో ఉన్న ఉద్దానంలో గత మూడేళ్లుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఇప్పుడిప్పుడే అన్నివర్గాల వారికి నమ్మకం కలుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటనలు రావడం దారుణమని దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. స్థానికులు, వ్యాధిగ్రస్థులు భయాందోళనలు చెందాల్సిన పనిలేదని కచ్చితంగా వ్యాధి మూలాలను కనుగొని ఈ ప్రాంతానికి శాశ్వత ఉపశమన చర్యలు చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

చిత్తశుద్ధితో పనిచేస్తేనే గుర్తింపు

అరవసరియాపల్లి (కంచిలి), న్యూస్‌టుడే: చిత్తశుద్ధితో కూడిన విధులతోనే అందరి మన్ననలు పొందొచ్చని, సమాజానికి దిక్సూచి లాంటి ఉపాధ్యాయులు విద్యార్థులను మంచి దారిలో నడిపేందుకు శ్రమించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. అరవసరియాపల్లి నుంచి బదిలీపై కత్తివరం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు టి.ఈశ్వరరావు, బి.పుణ్యవతిలను గ్రామస్థులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సర్పంచి పి.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ దేవదాసురెడ్డి, స్థానిక ప్రముఖులు పాల్గొని ఇద్దరు ఉపాధ్యాయులను సన్మానించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎ.ఎస్.పల్లి గ్రామస్థులు

జనవరికి 'వంశధార' పూర్తి చేద్దాం



మాట్లాడుతున్న మంత్రి పితాని సత్యనారాయణ

(మొదటిపేజీ తరువాయి) ప్రాధాన్యమైన జిల్లాలో వ్యవసాయ దిగుబడులను గోదావరి జిల్లాల స్థాయిలో పెంచేందుకు అనువైన విధానాలను అమలు చేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలోనికోడి రామ్మూర్తి స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషిపై మంత్రి పితాని ప్రసంగించారు. వివిధ అంశాలపై ఏమన్నారో ఆయన మాటల్లోనే..

2018 ఆఖరుకు నదుల అనుసంధానం

వచ్చే ఏడాది చివరినాటికి వంశధార, నాగావళి అనుసంధానం పూర్తి చేస్తాం. వంశధార ప్రాజెక్టు పరిధిలో భూసేకరణ పూర్తి చేశాం. పునరావాసం కల్పించాం. ఇందుకోసం మంజూరైన రూ.421 కోట్ల పంపిణీ దాదాపు పూర్తయింది. వంశధార పనులు పూర్తి చేసేందుకు ప్రజలంతా సహకరించాలి. వచ్చే జనవరి నాటికి పూర్తి చేసి..జలాశయం నుంచి నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బలంగా విశ్వసిస్తున్నారు. మనకోసం చేపట్టే ఈ ప్రాజెక్టుకు అన్ని విధాలా... అంతా సహకరించాలి. సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి ప్రాజెక్టు ఆయకట్టు స్థిరీకరణ పనులు, ఆఫ్‌షోర్‌ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం. రెల్లిగెడ్డ, గంగసాగరం, కొండతోయగెడ్డ, భీంపురం, దుర్గగెడ్డ, లోవగూడగెడ్డ, కుంబిడిగెడ్డలను ఆధునికీకరిస్తున్నాం.

ఎగువ ప్రాంతాలకు ఎత్తిపోతల పథకాలతో

కాలువల కంటే ఎత్తులో ఉన్న భూములకు సాగునీటిని అందించేందుకు ఎత్తిపోతల పథకాలను చేపడుతున్నాం. కొత్తూరు మండలం కుడుమ, మాతల పథకాలను రూ.19.82 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. 12 ఎత్తిపోతల పథకాలకు డిస్ట్రిబ్యూటరీ పైపులైన్లు వేసేందుకు ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.11.6 కోట్ల మంజూరు చేశాం. దీనివల్ల 8,620 ఎకరాలకు నీరందుతుంది. రూ.185 కోట్లతో చేపట్టే ఎత్తిపోతల పథకం కూడా త్వరితగతిన పూర్తి చేస్తాం.

దిగుబడులు పెంచుతాం..

జిల్లాలో దిగుబడులు పెంచేందుకు రైతులను ఆధునిక పద్ధతులవైపు మళ్లించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఈ ఏడాది యాంత్రీకరణకు రూ.24.88 కోట్లు ఖర్చు చేస్తున్నాం. జిల్లాలో 360 మందికి రాయితీపై రైతు రథం కింద ట్రాక్టర్లను అందిస్తున్నాం. జిల్లాలో 26 క్లస్టర్లలో 3,360 హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరణలో పెట్టాం. ఈ ఖరీఫ్‌లో 2.26లక్షల మంది రైతులకు రూ.1,182 కోట్ల రుణాలను మంజూరు చేశాం. అధిక దిగుబడి సాధించడమే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

ఉపాధితో క్రీడామైదానాల అనుసంధానం

ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడామైదానాలను అభివృద్ధి చేస్తున్నాం. రూ.5 లక్షల వంతున 370 పాఠశాలల్లో క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తున్నాం. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 492 కి.మీ. మేర ఉపాధిహామీతో కలిసి సిమెంటు రోడ్లు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం. 190 పంచాయతీలకు కొత్తగా భవనాలను మంజూరు చేశాం. 470 అంగన్‌వాడీ భవనాలను నిర్మిస్తున్నాం. ఇందులో ఇప్పటికే 70 పూర్తయ్యాయి.

1.2కోట్ల మొక్కలు నాటాలని..

జిల్లాలో 1.2కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు రచించాం. అటవీ శాఖ ద్వారా 60 లక్షల మొక్కలు, ఇతర సంస్థల ద్వారా మరో 60లక్షల మొక్కలు నాటాలని ప్రణాళికలు సిద్ధం చేశాం. కార్తీక వనమహోత్సవం నాడు ప్రారంభిస్తాం. 860 గ్రామాల్లో రహదారుల పక్కన 865కి.మీ పొడవునా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.

ఎన్టీఆర్ విద్యోన్నతి కింద ఆరుగురికి శిక్షణ

ఈ ఏడాది ఎన్టీఆర్ విద్యోన్నతి కింద సివిల్స్ తదితర ఉన్నత స్థాయి పోటీ పరీక్షలకు ఆరుగురు విద్యార్థులను శిక్షణకు పంపించాం. గిరిజనులకు రూ.12.16కోట్లతో 599 యూనిట్లు మంజూరు చేశాం. ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీలు, వికలాంగులు, సహా కాపులు, బ్రాహ్మణుల అభ్యున్నతికి ఆరుశాతం వడ్డీతో.. 35 శాతం రాయితీపై.. అత్యాధునికమైన ఇన్నోవా తదితర కార్లను పంపిణీ చేసి ఉపాధి అవకాశాలు కల్పించాం. జిల్లాలో బీసీ, కాపు భవన్‌లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మత్స్యకారులకు ప్రత్యేక ఫైబర్‌బోట్లును 80శాతం రాయితీతో అందిస్తున్నాం.

జిల్లా కేంద్రంలో చేనేత బజారు

చేనేత వస్త్రాలకు జిల్లా ప్రసిద్ధి. పొందూరు ఖాదీ ప్రపంచ ఖ్యాతిని గాంచింది. జిల్లాలో నేతన్నల పురోభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించాం. వీరి ఉపాధికి 19 క్లస్టర్ భవనాలను నిర్మించాం. వాటిపై మరో అతస్తు నిర్మించి కుట్టు యంత్రాలను కూడా అందుబాటులో ఉంచి మహిళలకు శిక్షణ ఇవ్వబోతున్నాం. డేఅండ్‌నైట్ కూడలిలో అత్యాధునిక వసతులతో చేనేత బజార్ నిర్వహణకు భవనం నిర్మిస్తున్నాం.

చంద్రన్న బీమా సాయం...

చంద్రన్న బీమా పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ప్రమాదవశాత్తూ కుటుంబ యజమాని ఆకస్మికంగా మృతిచెందడంవల్ల కుటుంబాలు రోడ్డున పడకుండా ఈ పథకం చేయూతను అందిస్తోంది. జిల్లాలో 12.59 లక్షల మందికి ఈ బీమా పథకాన్ని వర్తింపజేస్తున్నాం. ఇప్పటి వరకు 2,479 దరఖాస్తులు పరిష్కరించి రూ.13.04కోట్లు చెల్లించాం.

ట్రిపుల్‌ఐటీ తరగతులు ఇక్కడే..

ప్రస్తుతం నూజివీడులో జరుగుతున్న ట్రిపుల్‌ఐటీ తరగతులను ఇక్కడే నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ఐటీ కోసం ఇప్పటికే 200 ఎకరాలు కేటాయించాం. ఈ ఏడాది విడుదలైన పది, ఇంటర్, ఒకేషనల్ ఫలితాలలో జిల్లా విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపటం గర్వకారణం.

కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకుంటున్నాం..

శ్రీకాకుళం రిమ్స్‌లో నెఫ్రాలజీ యూనిట్‌ను నెలకొల్పేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. స్టేజి మూడు నుంచి స్టేజి 5 వరకు వ్యాధితీవ్రత ఉండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు ప్రభుత్వం నెలకు రూ.2,500 పింఛన్లను మంజూరు చేసింది. వ్యాధి మూలాలను కనుగొనడానికి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవలనే అంతర్జాతీయ బృందం వచ్చి పరిశీలించి వెళ్లింది. ఉద్దానంలోని ఏడు మండలాల్లో పరిధిలోని 128 గ్రామాలకు శుద్ధజలాలను అందించేందుకు రూ.16 కోట్లతో ఏడు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నాం.

వచ్చే అక్టోబరుకు ఇంటింటికి మరుగుదొడ్డి

జిల్లాలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మిస్తాం. 2018 అక్టోబరు నాటికి 2.96 లక్షల మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా శ్రీకాకుళాన్ని ప్రకటించాలని కృతనిశ్చయంతో ఉన్నాం. తొలిదశలో 369 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన నిర్మాణాలు పూర్తి కానున్నాయి. ఇప్పటికే 15 పంచాయతీలు బహిరంగ మల విసర్జన రహిత పంచాయతీలుగా గుర్తింపు పొందాయి.

భారీ పెట్టుబడులతో..

2016లో విశాఖ పట్నంలో జరిగిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాల మేరకు శ్రీకాకుళం జిల్లాలో రూ.9,215కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 16 భారీ పరిశ్రమలు ముందుకు వచ్చాయి. వీటిద్వారా 49,475 మంది ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విజయనగర్ కోకోనట్ ప్రాసెసింగ్ పరిశ్రమ రూ.240కోట్లతో నెలకొల్పి ఇప్పటికే ఉత్పాదకతను ప్రారంభించింది.

'అమృత్' పట్టణంగా శ్రీకాకుళం

అమృత్ పథకం కింద శ్రీకాకుళంలో నీటి సరఫరాకు రూ.24కోట్లు , మురుగు నీటి పారుదల వ్యవస్థ మెరుగుకోసం రూ.150కోట్లు, వర్షపునీటికాలువ వ్యవస్థకు రూ.119 కోట్లు, పట్టణ రవాణా వ్యవస్థ మెరుగుదలకు రూ.7.5కోట్లు, పార్కులు, పచ్చదనం అభివృద్ధికి రూ.10కోట్లు వెరసి రూ.310కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. రూ.400 కోట్లతో రింగురోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ.7.16కోట్లతో రహదారులు, కాలువ పనులు చేపట్టాం.

అధునాతనంగా కలెక్టరేట్ భవనసముదాయం

అన్ని హంగులతో అధునాతనంగా కలెక్టరేట్ భవన సముదాయాన్ని నిర్మించే పనులను రూ.118.5కోట్లతో చేపడుతున్నాం. ఏఈపీడీఆర్‌పీ కింద అయిదు రహదారులకు రూ.55.4 కోట్లు మంజూరు చేశాం. వివిధ పద్దుల కింద రూ.107కోట్లతో 40 రహదారుల పనులను చేపట్టాం. వీటిలో రూ.54 కోట్ల విలువైన 28 పనులు పూర్తి చేశాం.



ప్రత్యేక వాహనం పైనుంచి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న మంత్రి పితాని

ప్రత్యేక వాహనం పైనుంచి వందన స్వీకరణ

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నగరం, బలగ, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా సాయుధ దళాల గౌరవ వందనాన్ని మంత్రి పితాని స్వీకరించారు. పరేడ్‌లో పాల్గొనేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ప్రత్యేకంగా ఆలంకరించిన వాహనాన్ని జిల్లా యంత్రాంగం సిద్ధం చేసింది. అందులో నుంచి మంత్రి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ, హోంగార్డులతో పాటు 500 మీటర్ల జాతీయ జెండాతో వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు స్టేడియంలో ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి వి.బి. నిర్మలాగీతాంబ, ఐటీడీఏ పీవో ఎల్. శివశంకర్, జేసీ-2 పి.రజనీకాంతరావు, ఏఎస్పీ షేక్ షరీనాబేగం, ఆర్డీవో బి.దయానిధి తదితరులు పాల్గొన్నారు.

వాహన యజమానులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి) సేవలు మొత్తం ఆన్‌లైన్ చేశారు. అయితే ఫ్యాన్సీ నెంబర్ల కేటాయింపునకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ రూపొందించకపోవటంతో ఫ్యాన్సీ నెంబర్లను వాహనచోదకులు పొందలేకపోయారు. ఈ అంశంపై పరిశీలన చేసిన తరువాత ప్రభుత్వం పునరాలోచించింది. ఎట్టకేలకు ఆఫ్‌లైన్‌లో ఉప రవాణ కమిషనర్ కార్యాలయంలో ఫ్యాన్సీ నెంబర్లు రిజర్వు చేసుకునే అవకాశం కల్పించింది. ఈనెల 16 నుంచి 19 వరకు ఎ.పి.30 ఎ.హెచ్ సిరీస్‌తో ఈ నంబర్లు ఉంటాయి. బుధవారం నుంచి తమ కార్యాలయంలో ఆఫ్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునే సౌకర్యం అందుబాటులోకి వస్తోందని డి.టి.సి. శ్రీదేవి 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు. 19 వరకు అందుబాటులో ఉన్న ఫ్యాన్సీ నెంబర్ల జాబితా ప్రభుత్వం విడుదల చేసిందని ఆ మేరకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. నిర్దేశించిన రోజున ఏదైనా ఫ్యాన్సీ నెంబరు రిజర్వు కాకపోతే ఆ మరుసటి రోజునుంచి ఎప్పుడైనా రిజర్వు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

రిజర్వు చేసుకోవాల్సిన నంబర్లు ఇవీ

16న: 0001, 0099, 0333, 0555. 0123 , 0222, 0369, 0003. 0005. 000, 0007, 0111. 0234. 0306, 0405, 0789

17న: 0009, 0666, 0777, 0888, 0444, 0567, 0786, 0818, 0909, 1188, 1234, 1314, 1818, 1899. 2277. 2772

18న: 0999, 2222, 3333, 4444, 1111, 1116, 3366, 2345, 2727, 2799, 3636, 3663, 3699, 4545, 4554, 4567.

19న: 9999, 5555, 6666, 7777, 8888. 3456, 4455, 4599, 5678, 6336, 6633, 6789, 7227, 7722, 8118, 8811, 9009, 9099. వాహన యజమానులు పూర్తి వివరాలు బుధవారం నుంచి తమ కార్యాలయంలో తెలుసుకుని నిర్దేశిత చలానా చెల్లించి ఫ్యాన్సీ నెంబర్లు పొందవచ్చని డీటీసీ శ్రీదేవి తెలిపారు.

పక్కనే గొయ్యి.. పట్టించుకునేవారేరీ?

నేటిచిత్రం



రహదారికి గొయ్యి పడిన ఈ దృశ్యం జలుమూరు మండలం చల్లవానిపేట- శ్రీముఖలింగం రహదారిలోని కొండపోలవలస సమీపంలోనిది. గత నెలలో కురిసన వర్షాలకు రహదారి పక్కన ప్రమాదకరంగా గొయ్యి పడింది. సుమారు నెల రోజులు గడుస్తున్నా దీనిని పూడ్చలేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై రహదారులు, భవనాల శాఖ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ తక్షణమే రహదారిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, జలుమూరు

ప్రతిభకు... పురస్కారం

తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి స్వాతంత్య్ర సంబరాల వేదికపై... పలు విభాగాల్లో ప్రతిభ చూపిన అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవార్డులు అందించారు. వారిలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు వీరు.

–ఈనాడు, తిరుపతి



కింజరాపు ప్రభాకర్, ఏసీపీ ట్రాఫిక్, విశాఖ (ఇండియన్ పోలీసు మెడల్) స్వస్థలం: నిమ్మాడ



పులకల మాధవరావు, హెడ్‌కానిస్టేబుల్, విశాఖ సిటీ (ఇండియన్ పోలీసు మెడల్- స్వస్థలం జగతి గ్రామం



ఆర్.ఆర్.విద్యాసాగర్, డీఈ, ప్రాంతీయ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయం, శ్రీకాకుళం (రివార్డు, ప్రశంసాపత్రం)



ఏపీ మోడల్ స్కూలు (ఉత్తమ పాఠశాలల విభాగంలో మొదటిస్థానం), వావిల్లపల్లిపేట, పొందూరు (ప్రిన్సిపల్ ఐ.మార్తా తిలకం పురస్కారం అందుకున్నారు)

జాతీయ నాయకుల సేవలు ఎనలేనివి



జెండాను ఎగురవేస్తున్న జిల్లా జడ్జి వి.బి.నిర్మలగీతాంబ

శ్రీకాకుళం(లీగల్), న్యూస్‌టుడే: జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి వి.బి.నిర్మలగీతాంబ మంగళవారం జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతీయ నాయకుల సేవలను కొనియాడారు. ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి వి.గోపాలకృష్ణారావు, ఇతర న్యాయమూర్తులు పి.వి.ప్రసాదరావు, వివేకనంద శ్రీనివాస్, ఆర్.శాంతశ్రీ బి.శ్రీరాంమూర్తి, పప్పల. జగన్నాధరావు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.సత్యనారాయణ, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కె.తిరుమలరావు, పి.మల్లిబాబు, నాగభూషణ్‌రావు, తదితరులతో పాటు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

500 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థుల ప్రదర్శన

ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా క్రీడాప్రాధికార సంస్థ నిర్వహణలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం 500 మీటర్ల భారీ నమూనా జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ ప్రదర్శనను కలెక్టర్ కె.ధనంజయరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. 80 అడుగుల రహదారి మీదుగా, పొట్టి శ్రీరాములు కూడలి, పాలకొండ రోడ్డు, డేఅండ్‌నైట్ మీదుగా కోడి రామ్మూర్తి క్రీడా మైదానానికి చేరుకుంది. మునుపెన్నడూ లేని విధంగా జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించడంతో నగర ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 200 మంది విద్యార్థులు, క్రీడాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. క్రీడా మైదానంలో జాతీయ జెండాను విద్యార్థులు ప్రదర్శించడంతో స్వాతంత్య్ర దిన వేడుకల్లో పాల్గొన్నవారంతా ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో జేసీ చక్రధర్‌బాబు, ఆర్డీఓ దయానిధి, డీ ఎస్‌డీవో బి.శ్రీనివాస్‌కుమార్, జేసీ-2 పి.రజనీకాంతరావులు పాల్గొన్నారని, వారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని డీఎస్‌డీవో తెలిపారు.



జెండాను ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

పతాకం రెపరెపా.. కదిలారు చకచకా



80 అడుగుల మార్గంలో భారీ పతాకంతో ర్యాలీగా..

ఆకట్టుకున్న భారీ జెండా

ఈదుపురం (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: భారత జాతీయతను చాటిచెప్పేలా మంగళవారం ఈదుపురం యువత, విద్యార్థులు వందడుగుల జెండాతో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బలిదాస్ విద్యా సాంస్కృతిక సంఘం అధ్యక్షులు క్రైతోబసి బెహర ఆధ్వర్యంలో సుమారు వందడుగుల జాతీయపతాకంతో గ్రామవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.



బలిదాన్ సంస్థ ఆధ్వర్యంలో భారీ పతాకంతో విద్యార్థుల ప్రదర్శన

కావలి వాసికి రాష్ట్రపతి అవార్డు



అన్నెపు నర్సింహమూర్తి

సంతకవిటి, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం కావలి గ్రామానికి చెందిన రైతు బిడ్డ, విశాఖపట్నం తూర్పు ఏసీపీగా పనిచేస్తున్న అన్నెపు నర్సింహమూర్తి రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయ్యారు. 1991లో ఎస్సైగా ఎంపికైన ఈయన విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో సీఐగా, ఏసీపీగా విధులు నిర్వహించారు. ఈయన విధుల నిర్వహణలో భాగంగా గతంలో పలు పురస్కారాలు అందుకున్నారు. ఈయన ప్రాథమిక విద్య నుంచి, ఉన్నత విద్యవరకూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయికి ఎదిగారు. నర్సింహమూర్తి రాష్ట్ర పతిఅవార్డుకు ఎంపిక అవ్వడంతో తల్లిదండ్రులు చంద్రరావు, వరలక్ష్మి, గ్రామ సర్పంచి టి.సరస్వతి గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేసున్నారు.

శ్రీకూర్మం దేవస్థానంలో నేటి పూజలు

ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వదర్శనం. సాయంత్రం 7:30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశసనం. రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

–న్యూస్‌టుడే, శ్రీకూర్మం, (గార)

ఆదిత్య దర్శనం

అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి బుధవారం వేకువజామున 4 గంటలకు మేల్కొలుపు సేవ, అనంతరం సుప్రభాత సేవ, ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు. 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం. 7.30 నుంచి 11.30 గంటల వరకు అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన. 8 నుంచి ఒంటిగంట వరకు సూర్యనమస్కార సేవలు. ఆలయంలో శ్రీసిద్ధిబుద్ధి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అర్చనలు నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు బుధ గ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు మధ్యాహ్నం 12 గంటలు నుంచి నిత్యాన్నదానం 12.30 గంటలకు స్వామికి మహారాజభోగం. మధ్యాహ్నం రెండు గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామివారి పవళింపు సేవ. సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మహాహారతి. రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ. –న్యూస్‌టుడే, అరసవల్లి



ఎన్.వి.రమణ, హెడ్‌కానిస్టేబుల్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ | బి.గణేశ్, ఎస్.ఐ, గార | కె.వరలక్ష్మీ, ఉమెన్‌హెచ్‌సీ | బి.జగన్మోహనరావు, హెచ్‌సీ, మెరైన్ | టి.పాపారావు, ఎ.ఆర్.హెచ్‌సీ | ఎల్.వెంకటలక్ష్మీ, ఏఎస్ఐ, ట్రాఫిక్ శ్రీకాకుళం. | జి.వి.రమణ, ఎస్.ఐ, డీపీటీసీ శ్రీకాకుళం | పి.మురళీధర్, డీఎస్పీ, ఎస్సీ,ఎస్టీసెల్ | ఎం.జంగాలు, ఆర్ఎస్ఐ | కె.భార్గవరావునాయుడు. డీఎస్పీ శ్రీకాకుళం | డి.తిరుమలరావు, ఎస్.ఈ, టీబీపీసీ | పి.సుగుణాకర్‌రావు, ఈఈ, సర్వశిక్ష అభియాన్ | బలివాడ దయానిధి, ఆర్డీవో, శ్రీకాకుళం | ఆర్.గున్నయ్య, ఆర్డీవో, పాలకొండ | దవళ భాస్కర్‌రావు, నగరపాలక ఆరోగ్య అధికారి | ఎస్.తిరుపతిరావు, జిల్లా వైద్య అధికారి | కె.వి.ఆదిత్యలక్ష్మి, ఈడీ, ఎస్.సి.కార్పొరేషన్ | బి.రాజారావు, ఈడీ, బీసీ కార్పొరేషన్ | ఎం.ఎ.రహీమ్, ఏడీ, ఉద్యానవనశాఖ | హెచ్.కూర్మారావు, పీడీ, డ్వామా | జి.సి.కిషోర్‌కుమార్, పీడీ, డీఆర్‌డీఏ | మంత్రి పితాని నుంచి పురస్కారం స్వీకరిస్తున్న ఐటీడీఏ పీఓ శివశంకర్



కె.వెంకటరమణ, డిప్యూటీ అసిస్టెంటు కమిషనర్, వాణిజ్య పన్నులశాఖ | జి.రాణిమోహన్, సహాయ కమిషనర్, వాణిజ్యపన్నులశాఖ | ఐ.శ్రీవిద్య, ఏఈఈ, డిజైన్స్ (వంశధార) | బి.శేఖర్‌రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (వంశధార) టెక్కలి | డాక్టర్‌బి.జగన్నాధరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి | జి.మోహన్‌రావు, ఏటీవో, జిల్లా ఖజానాశాఖ, శ్రీకాకుళం | కె.సత్యవతి, ఆఫీసుసబార్డినేట్, జిల్లా ఖజానాశాఖ, శ్రీకాకుళం | వి.వాణిశ్రీ, ఎస్.ఐ, శ్రీకాకుళం | వి.సుబ్రహ్మణ్యం, డీఎస్పీ, మహిళాపోలీస్‌స్టేషన్ | పీజేవీ భగవతరావు, హెడ్‌కానిస్టేబుల్, డీసీఆర్బీ, శ్రీకాకుళం | పి.వి.రమణ, ఎఎస్.ఐ, డీసీఆర్బీ, శ్రీకాకుళం | ఎం.లక్ష్మయ్య, ఎస్.ఐ, డీసీఆర్బీ, శ్రీకాకుళం | జి.జయశ్రీ, సీనియర్ సహాయకులు, జిల్లా పోలీసు కార్యాలయం | వై.లిల్లీభాయ్, సీనియర్ సహాయకులు, జిల్లా పోలీసు కార్యాలయం | కె.రమణ, హెడ్‌కానిస్టేబుల్, స్పెషల్ బ్రాంచి | పి.వి.నరసింహులు, కానిస్టేబుల్, ఎస్‌సీఎస్టీసెల్, శ్రీకాకుళం | జి.వి.రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్, డీపీటీసీ, శ్రీకాకుళం | సూర్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్, స్పెషల్ బ్రాంచి | ఎస్.దుర్గారావు, ఎస్.ఐ, పీసీఆర్, శ్రీకాకుళం | జి.చంద్రబాబు, డీఎస్పీ, ఏఆర్, ఎచ్చెర్ల | ఎ.లక్ష్మునాయుడు, ఎఎస్.ఐ, జి.సిగడాం | ఎల్.పాపారావు, హెడ్‌కానిస్టేబుల్, టెక్కలి | జి.రాజేశ్, ఎస్.ఐ, టెక్కలి

నరనరాన భారతీయం ప్రతి స్వరాన వందేమాతరం!

ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు

స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర మరోసారి స్మరించుకున్నారు. త్యాగధనుల జీవిత లక్ష్యాలను వివరించారు. భారతదేశ విశిష్టతకు వందనం చేశారు. దేశం స్వాతంత్ర్యం సాధించుకున్న అనంతరం ప్రగతిని వివరించారు. నాటి మహనీయుల కృషి నేటి తరానికి ఏ విధంగా మేలు చేసిందో పేర్కొన్నారు. రాబోయే తరాల అభివృద్ధిని కాంక్షించారు. స్వాతంత్ర్య పోరు ఘట్టాలను, పలు సామాజిక అంశాలను నృత్య ప్రదర్శనల రూపంలో విద్యార్థులు వివరించారు. మొత్తంగా శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియం మంగళవారం స్వాతంత్ర్య వేడుకలతో కళకళలాడింది. ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. రాష్ట్ర కార్మికశాఖా మంత్రి , జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పితాని సత్యనారాయణ, ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు, జడ్పీ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి, శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిలు గిరిజన విద్యార్థినిలతో కలిసి ధింసా నృత్యాలు చేయటం ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయ పతాకాన్ని మంత్రి పితాని సత్యనారాయణ ఎగురవేసి ప్రసంగించారు. కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎస్పీ త్రివిక్రమవర్మ, సంయుక్త కలెక్టర్ చక్రధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులు, ప్రతిభావంతులకు పురస్కార పత్రాలు అందించారు.

–న్యూస్‌టుడే, కలెక్టరేట్ (శ్రీకాకుళం), శ్రీకాకుళం నగరం, బలగ



ధింసా నృత్యం చేస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ, జడ్పీ అధ్యక్షురాలు ధనలక్ష్మీ , ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే లక్ష్మీదేవి



ఆకట్టుకున్న ఎ.వి.ఎన్.ఎం పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థులు



భాష్యం పాఠశాల విద్యార్థుల నృత్యం



సింగుపురం కేజీబీవీ విద్యార్థినులు





గీతాంజలి స్కూల్ విద్యార్థుల ప్రదర్శన



సమరయోధులు అప్పలరామయ్య, సీతారామయ్యను సన్మానిస్తున్న మంత్రి పితాని


సమరయోధులకు సత్కారం

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నగరం, బలగ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ, తదితరులను ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పగుచ్ఛం, దుశ్శాలవతో సత్కరించి వారికి పాదాభివందనం చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తిలారుకు చెందిన మంత్రి అప్పలరామయ్య, మదనాపురానికి చెందిన మార్పు సీతారామయ్య , చిట్టివలసకు చెందిన కరుకోల జయలక్ష్మి, చినవెంకటాపురానికి చెందిన బొడ్డేపల్లి సరస్వతమ్మ, అలుదుకు చెందిన రావాడ లక్ష్మీనారాయణమ్మ, కరుకోల వెంకటపతి కుమార్తె సంతోషమ్మలను మంత్రి సత్కరించారు.





సీతంపేటలో విద్యార్థుల నృత్య ప్రదర్శన



శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి స్టేడియంలో..





వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు



శర్వాణీ విద్యార్థుల నృత్యాలు



పొందూరులో జాతీయ పతాకాలతో ప్రదర్శన





రాజాం జీఎమ్మార్ వరలక్ష్మి డీఏవీ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



యోగావిన్యాసాలు చేస్తున్న సారవకోట కేజీబీవీ విద్యార్థినులు

ఆకట్టుకున్న శకటాలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నగరం, బలగ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో వివిధ శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటాలు అందరిని ఆకట్టుకున్నాయి. డీఆర్‌డీఏ, డ్వామా, అగ్నిమాపకశాఖ, వ్యవసాయ శాఖ, ఎస్ఎస్ఏ, ఐటీడీఏ, వైద్య, ఆరోగ్యశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు శకటాలను ఏర్పాటు చేశాయి. గృహ నిర్మాణ సంస్థ, రవాణా శాఖ, పశు సంవర్ధకశాఖ, పౌరసరఫరాల శాఖ, జల వనరుల శాఖ తదితర శాఖలు శకటాల ప్రదర్శనలు నిర్వహించారు. డీఆర్‌డీఏ శకటం ప్రథమ, డ్వామా, ఐటీడీఏ శకటాలు ద్వితీయ, గృహ నిర్మాణ సంస్థ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల శకటాలు తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.



డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో..



డ్వామా..



ఐటీడీఏ



గృహనిర్మాణ సంస్థ



ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో..

దేశాభివృద్ధికి యువశక్తి కీలకం

మందస, న్యూస్‌టుడే : దేశ పురోభివృద్ధికి యువశక్తి కీలకమని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక సమన్వయకర్త ఆవదానుల అజశర్మ అన్నారు. మందసలో 'వర్తమాన పరిస్థితులు-భారతదేశం' అనే అంశంపై మంగళవారం చర్చాగోష్ఠి నిర్వహించారు. స్పందనే సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.కోదండరావు, మండల గౌరవాధ్యక్షులు పరమేశ్వరరావు పాల్గొన్నారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

దేశ నాయకుల ఆశయాలు నెరవేర్చేందుకు కృషిచేద్దాం



వర్సిటీలో జాతీయ జెండాను ఎగురువేస్తున్న ప్రధానాచార్యులు చిరంజీవి

అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేర్చేందుకు యువత కృషి చేయాలని అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ప్రధానాచార్యులు పెద్దకోట చిరంజీవి అన్నారు. మంగళవారం వర్సిటీలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా ఎన్‌సీసీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంతక ముందు రిజిస్ట్రార్ గుంట తులసీరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలను సద్వినియోగం చేసుకునేందుకు యువత బాధ్యతగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఆర్ఎస్ అధికారి మెట్ట రామారావు, పరీక్షల సమన్వయకర్త తమ్మినేని కామరాజు, చీఫ్‌వార్డెన్ బిడ్డికి అడ్డయ్య, ఆచార్యులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయండి



జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

అరసవల్లి, న్యూస్‌టుడే: జిల్లా ప్రజలకు సేవ చేయాలని పోలీసు సిబ్బందికి ఎస్పీ త్రివిక్రమవర్మ సూచించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, రోడ్డు ప్రమాదాల నివారణలోనూ, ఆస్తి నేరాలలో నేరస్థులను పట్టుకొని రికవరీ చూపించడంలో, హిరమండలంలో బందోబస్తు విధుల్లో సిబ్బంది ఎంతో ఓర్పుతో ముందుకెళ్లడం సంతోషించాల్సిన విషయమన్నారు. స్థానిక ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో సీఐ రఘువీర్‌విష్ణు, ఎస్ఐ చిన్నంనాయుడులు జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ షీరీన్‌బేగం, డీఎస్పీ భార్గవరావునాయుడు, కృష్ణమూర్తినాయుడు, చంద్రబాబునాయుడు, మురళీధర్, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

రాజ్యాంగం అందించిన హక్కులు అర్హులందరికి చేరాలి

శ్రీకాకుళం(లీగల్), న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం అందించిన హక్కులు అర్హులందరికి చేరేలా అందరూ కృషి చేయాలని జిల్లా జడ్జి వి.బి.నిర్మలగీతాంబ పేర్కొన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా



మాట్లాడుతున్న జిల్లా జడ్జి వి.బి.నిర్మలగీతాంబ

జిల్లా బార్ అసోసియేషన్ భవనంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వాతంత్ర ఫలాలు అందరికి చేరాలని, వారి త్యాగం వృథా కారాదన్నారు. జిల్లాబార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు.సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో న్యాయవాదులు ముందుండి నడిపించారని, అలాగే సమాజ అభివృద్ధిలో అంతే ఉత్సాహంగా పాల్గొంటామన్నారు. అనంతరం గత కొన్ని రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను జిల్లా జడ్జి చేతుల మీదుగా అందించారు. అలాగే న్యాయవాది గోవిందరావు కుమారుడు జె.వి.ఎస్.రాజ్‌కిరణ్ రూపొందించిన దేశభక్తి గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వి.గోపాలకృష్ణారావు, ప.వి.ప్రసాదరావు, ఆర్.శాంతశ్రీ, బి.శ్రీరాంమూర్తి, జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బెహరాతిరుమలరావు, కడగల రాంబాబునాయుడు, తలే లక్ష్మణరావు, పిట్ట దామోదరరావు, జగదీష్ సింగ్, త్రిపురాన వరప్రసాదరావు, కోటి సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా బార్ అసోసియేషన్ వద్ద జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపు.సత్యనారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు.

వర్షం కురిసి... పుస్తకాలు తడిసి!



ఆరుబయట పుస్తకాలను ఆరబెట్టిన ఈ దృశ్యం సారవకోట ఉపాధి హామీ పథకం కార్యాలయం ఆవరణలోనిది. సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కార్యాలయంలోకి నీరు చేరడంతో 2016-17 సంవత్సరానికి చెందిన కొలతల పుస్తకాలు తడిసిముద్దయ్యాయి. మంగళవారం కార్యాలయానికి వచ్చిన సిబ్బంది వాటిని చూసి ఆరుబయట ఆరబెట్టారు. ఈ విషయమై ఏపీవో శశి భూషణరావు మాట్లాడుతూ కార్యాలయం పురాతన ఇరుకు గదిలో ఉందని, గది నేలమట్టానికి సమాంతరంగా ఉండడంతో వర్షం కురిస్తే నీరు చేరుతోందన్నారు. గది ఇరుకుగా ఉండడంతో దస్త్రాలు, కొలతల పుస్తకాలు నేలపైనే ఉంచాల్సి వస్తోందని, దీంతో వర్షం కురిస్తే తడిసిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

– న్యూస్‌టుడే, సారవకోట

రూ.143.94 లక్షల చెక్కుల పంపిణీ



స్టాల్స్‌ను సందర్శిస్తున్న మంత్రి పితాని, తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నగరం, బలగ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు రూ.143.94 లక్షల చెక్కులను మంత్రి పితాని సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. డీఆర్‌డీఏ ద్వారా బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ఉద్యానవన రైతులకు, చంద్రన్న బీమా, తదితర పథకాల ద్వారా రూ.136.61 లక్షల చెక్కులు, ఉపకరణాలు పంపిణీ చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 75 మందికి, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 50 మంది లబ్ధిదారులకు వ్యక్తిగత రుణాలు అందించారు. మత్స్య, పశు సంవర్ధక, సూక్ష్మ నీటిపారుదల శాఖల ద్వారా లబ్ధిదారులకు వివిధ ఉపకరణాలను అందజేశారు.

ఆకట్టుకున్న స్టాల్స్ ... ప్రభుత్వశాఖల ప్రగతిని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ అకట్టుకున్నాయి. డీఆర్‌డీఏ, ఆటవీ, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మెప్మా, తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఈ స్టాల్స్‌ను మంత్రి పితాని సత్యనారాయణ, జడ్పీ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి, తదితరులు సందర్శించి, ఆయా శాఖల్లో చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని అధికారులను ఆడిగి తెలుసుకున్నారు.

సమీకృత వ్యవసాయానికి నాంది

తక్కువ విస్తీర్ణం... ఎక్కువ ఆదాయం...


కోళ్ల పెంపకం కోసం సిద్ధం చేస్తున్న షెడ్


గట్టుపై వేసిన మొక్కలు


చేపల పెంపకం కోసం ఏర్పాటు చేసిన కందకాలు

పాలకొండ, న్యూస్‌టుడే : ఒక వైపు చోడి పంట సాగు... మరో వైపు చేపల పెంపకం... మరో వైపు గట్లపై మొక్కల పెంపకం... ఇదీ సమీకృత వ్యవసాయం తీరు. సాగులో నూతన ఒరవడికి నాంది పలికారు నగరపంచాయతీ పరిధిలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి దుప్పాడ శివాజి. తనకు ఉన్న ఎకరం పంటపొలంలో చోడి పంటను సాగు చేస్తున్నారు. కొద్ది విస్తీర్ణంలో బెండ పంటను పండిస్తున్నారు. ఎకరన్నర పంటపొలం చుట్టూ యంత్రంతో తవ్వించారు. ఇందులోనీటిని నింపారు. మత్స్యశాఖ అందించిన 650 చేపలను ఇటీవలే నీటిలో విడిచిపెట్టారు. గట్టుపై ఇప్పటికే మామిడి, కొబ్బరి చెట్లు నాటారు. గట్టుపై ఇరువైపులా బీర, చిక్కుడిపాదులు వేశారు. గట్టు అంచున అరటి మొక్కలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మరో వైపు కోళ్లపెంపకం, పుట్టగొడుగుల పెంపకానికి సంబంధిత అధికారులతో చర్చిస్తున్నారు. ఈయనకు ఆముదాలవలస కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త చిన్నంనాయుడు, మత్స్యశాఖ అధికారులు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. సమీకృత సాగుతో తనకు సాగునీటి ఇబ్బందిలేదని దీంతోపాటు చేపల ద్వారా అదనపు ఆదాయం పొందుతున్నట్లు శివాజీ చెబుతున్నారు. ఇంటికి అవసరమైన కాయగూరలు సమకూరుతాయని వివరించారు. ఈ తరహా సాగు పాలకొండ ప్రాంతానికి అనువైనదిగా ఆయన పేర్కొంటున్నారు. సాగునీటి సమస్య ఎదురుకాదన్నారు. ఒక్క పంటకే పరిమితమవుతున్న ఈ ప్రాంత రైతులకు శివాజీ ఆదర్శంగా నిలుస్తున్నారు.


శివాజీ


సాగవుతున్న చోడి పంట


సాయన్నగెడ్డలో నిలిచిన గుర్రపుడెక్క

గుదిబండగా గుర్రపుడెక్క

సంతకవిటి, న్యూస్‌టుడే: గుర్రపుడెక్క పేరు వింటేనే రైతన్న గుండెగుబేలుమంటుంది. శివారు గ్రామలకు నీరందకపోవడం, వర్షాలు కురవకపోవడంతో కాలువలో వస్తున్న నీటిపై ఆధారపడే రైతన్నకు గుర్రపు డెక్క రూపంలో ప్రమాదం పొంచి ఉంది. సాగునీటి కాలువల్లో ప్రవాహానికి అడ్డంగా ఉంటున్న గుర్రపు డెక్క వల్ల సాగునీరు అందని పరిస్థితి నెలకొంటుంది. ఇది కాలువలు , చెరువుల్లో ఒకసారి చేరిదంటే వదలడం లేదు. గుర్రపుడెక్క లేకుండా ఉండేందుకు రైతులు ఎన్నో చర్యలు తీసుకుంటున్నా బాధలు మాత్రం తప్పడం లేదు. ఇది సాగునీటి ప్రవాహాన్ని నిరోధించడంతో పాటు, సాగునీటి నిల్వకు అవరోధంగా ఉంటుంది. అలాంటి గుర్రపుడెక్క సాయన్నగెడ్డ, నారాయణపురం కుడి, ఎడమ ప్రధాన కాలువల్లో , మడ్డువలస ప్రధాన కాలువల్లో తీవ్రస్థాయిలో పెరిగిపోతుంది. ముఖ్యంగా మడ్డువలస జలాశయంలో విపరీతంగా ఉంది. గత ఏడాది కాలువల్లో పూడికతీత పనులు చేపట్టినా గుర్రపుడెక్క రాకుండా నియంత్రించలేకపోయారు. దీంతో ఈ ఏడాది అన్ని ప్రధాన కాలువల్లో అసంఖ్యాకంగా పెరుగుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న ఈ కలుపు రైతు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అధికారులు స్పందించి గుర్రపుడెక్క లేకుండా చేయాలని రైతులు కోరుతున్నారు.


కాలువలో కల్వర్టు వద్ద ప్రవాహానికి అడ్డంగా


నిర్వాసితులతో మాట్లాడుతున్న ఆర్డీఓ ఆర్.గున్నయ్య


మహిళల ఆగ్రహం

తులగాం వద్ద ఉద్రిక్తత

పోలీసుల పహారాలో పంటపొలాల్లో పనులు

అడ్డుకున్న నిర్వాసితులు

హిరమండలం, న్యూస్‌టుడే : వంశధార నిర్వాసిత గ్రామం తులగాం వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల పహారాలో ప్రొక్లయినర్‌లతో పంట పొలాలను తొక్కించి, గట్లు తొలగించడంతో ఆగ్రహించిన గ్రామస్థులు ఒక్కసారిగా అక్కడి చేరుకున్నారు. పనులు చేస్తున్న యంత్రాలను అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులు నిలువరించేందుకు ప్రయత్నించడంతో వాతావరణం వేడెక్కింది. నిర్వాసితులు మాట్లాడుతూ అధికారుల తీరును తప్పుబట్టారు. తమ గ్రామం పరిధిలో 800 ఎకరాలుంటే అందులో 700 ఎకరాలు మట్టిసేకరణ జరిపారన్నారు. పోలీసులకు, నిర్వాసితులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఆర్డీఓ ఆర్.గున్నయ్య, తహసీల్దార్ ఎం.కాళీప్రసాద్, వంశధార ఈఈ సీతారామ నాయుడులపై ఆగ్రహం వ్యక్తం చేసిన నిర్వాసితులు ప్యాకేజీ మంజూరు చేయని కుటుంబాలకు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పనులు ప్రారంభించాలన్నారు. పోలీసుల సూచన మేరకు తహసీల్దార్ కార్యాలయంలో దుగ్గుపురం, పాడలి, తులగాం, ఇతర నిర్వాసిత గ్రామాలకు చెందిన కొంతమంది ఆర్డీఓ, ఈఈ, తహసీల్దార్‌లతో చర్చలు జరిపారు. పంట వేయని భూముల్లో మట్టి సేకరించాలని నిర్వాసితులు కోరారు. దానికి అధికారులు అంగీకరించలేదు. మరోసారి తులగాం పంట భూముల వద్దకు వెళ్లి పరిశీలించారు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నిర్వాసితులు అధికారులు, పోలీసులను పరుష పదజాలంతో దూషించారు. ఈ సమయంలో పోలీసుల గస్తీ మధ్య పనులు చేస్తున్న వాహనాలు, యంత్రాలను వేరే చోటుకి తరలించారు. ఈ పరిణామాలన్నీ డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు.


పోలీసుల పహారాలో ప్రొక్లయినర్‌తో పొలాల్లో పనులు చేస్తున్న దృశ్యం

కలలన్నీ కల్లలైపోయాయి!

ఇల్లయ్యగారిపేటలో

విద్యుదాఘాతంతో యువకుడి దుర్మరణం

ఇల్లయ్యగారిపేట(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ఆ కుటుంబం నిరుపేద కుటుంబం.. తాము నిరక్షరాస్యులైనప్పటికీ ఉన్నంతలో వ్యవసాయం చేసుకుంటూ తమ కుమారులను ఉన్నతంగా చదివించాలని.. ప్రభుత్వ కొలువులు సాధిస్తే చూడాలని ఆ తల్లిదండ్రులు కన్న కలలు మసిబారిపోయాయి. చేతికి అందివచ్చిన కొడుకును విద్యుత్తు తీగ రూపంలో మృత్యువు కబళించడంతో వారి రోదనలు మిన్నంటాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొందూరు మండలంలోని ఇల్లయ్యగారి పేటకు చెందిన కొంచాడ త్రినాధరావు, లక్ష్మీ దంపతుల రెండో కుమారుడు కొంచాడ వెంకటరమణ(25) గ్రామం సమీపంలోని పొలం వద్ద మంగళవారం విద్యుదాఘాతానికి గురై సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందాడు. ఈ యువకుడు శ్రీకాకుళంలోని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని పోలీస్ ఉద్యోగాలకు, వివిధ పోటీ పరీక్షలకు ముమ్మరంగా సాధన చేస్తున్నాడు. అందులో భాగంగా ప్రతి రోజు గ్రామం సమీపంలోని రహదారిలో స్నేహితులతో కలిసి వ్యాయామంతో పాటు పరుగు సాధన చేస్తుంటాడు. రహదారి పక్కనే గల తమ పొలంలోని మొక్కజొన్న పంటపై ఎండిన తాటికమ్మలు పడటంతో మొక్కలు పాడైపోతాయనే ఉద్దేశంతో ఆ కమ్మలను తొలగిస్తుండగా చాలా కిందకు వేలాడి ఉన్న విద్యుత్తు తీగలు తగలడంతో విద్యుదాఘానికి గురై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై ఎస్.బాలరాజు తెలిపారు.

ప్రభుత్వ కొలువు సాధించాలనే..: ప్రభుత్వ కొలువు సాధించాలనే తపనతో డిగ్రీని పూర్తి చేసి వివిధ పోటీ పరీక్షలకు ముమ్మరంగా వెంకటరమణ సాధన చేస్తుండేవాడు. తన అన్నయ్య కొంచాడ రమేష్ ఏపీఎస్‌పీ కానిస్టేబుల్‌గా పనిచేస్తుండటంతో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఇటీవల జరిగిన ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల పరీక్షలను రాశాడు. క్రమం తప్పకుండా ప్రతి రోజు సాధన చేస్తుండేవాడు. సాధనకు వచ్చిన వెంకటరమణ విద్యుదాఘాతానికి గురికావడంతో తామంతా చూస్తుండగానే మృతి చెందాడంటూ స్నేహితులు రోదించారు.

విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతోనే..: మండలంలో విద్యుదాఘాతానికి గురై వారం రోజుల్లో ఇద్దరు మృతి చెందడం ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ నెల 7వ తేదీన కృష్ణాపురం గ్రామం వద్ద దల్లిపేటకు చెందిన మేకల కాపరి పెయ్యిల తవుడు(55) అనే వ్యక్తి విద్యుత్తు సరఫరా జరిగిన విద్యుత్తు స్తంభం స్టేవైర్ తగిలి మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసినదే. పంట పొలాల వద్ద విద్యుత్తు తీగలు కిందకు వాలి ప్రమాదకరంగా ఉన్నాయని అధికారులకు పలు మార్లు తెలియజేసినప్పటికీ వారు స్పందించలేదంటూ గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇప్పుడు ఆ తీగల కారణంగా ప్రమాదం జరిగి యువకుడి నిండు ప్రాణం బలైపోయిందని, అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమంటూ గ్రామస్థులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బందికి సమాచారం అందించినా..: ఈ ప్రమాదంపై సంబంధిత పోలీసు, రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ సంఘటనా స్థలం వద్దకు చేరుకునేసరికి మూడు గంటలు పట్టిందంటూ గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రమాదంపై సంబంధిత అధికారులకు ఉదయం 7 గంటలకు సమాచారం అందించగా వారు 10 గంటల వరకు సంఘటనా స్థలానికి చేరుకోకపోవడం దారుణమని గ్రామస్థులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో విషాదఛాయలు: విద్యుదాఘాతానికి యువకుడు మృతి చెందిన సంఘటనతో ఇల్లయ్యగారిపేటలోని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఆర్తనాదాలు మిన్నంటడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు
కొంచాడ వెంకటరమణ (దాచిన చిత్రం)



సత్యసాయి స్వర్ణరథం వద్ద భక్తులు

టెక్కలి చేరుకున్న సత్యసాయి స్వర్ణరథం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి స్వర్ణరథానికి సాయిభక్తులు నీరాజనాలు పలికారు. పూరి నుంచి తిరుపతి వెళ్తున్న రథం మంగళవారం టెక్కలి చేరుకుంది. సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో స్థానిక హీరో షోరూం సమీపం నుంచి వెంకటేశ్వరాలయం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులు కోలాటాలతో ఆకట్టుకున్నారు. భక్తిపాటలతో దారిపొడవునా ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. స్థానిక సత్యసాయి భక్తులతో పాటు చుట్టుపక్కల మండలాల భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

టెక్కలి, న్యూస్‌టుడే: చాకిపల్లికి చెందిన శాంతికుమారి అనే యువతి మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇంట్లో మనస్పర్ధల కారణంగా విషం తాగినట్లు స్థానికుల చెబుతున్నారు. వెంటనే ఆమెను కుటుంబసభ్యులు టెక్కలి ప్రాంతీయాసుపత్రికి తరలించగా, వైద్యాధికారి శ్రీనివాసరావు ప్రాథమిక చికిత్స అందించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు గౌతు లచ్చన్న జయంతి

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సర్దార్ గౌతు లచ్చన్న 108వ జయంత్యుత్సవాలు నిర్వహించనున్నట్లు రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పి.రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30, 11:30)

గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)

హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)

ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)

జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా.4:00)

బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)

విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)

హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా.7:00)

బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, రాత్రి: 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

చెరకులో కలుపు నివారణ



కలుపు మందు చల్లుతున్న రైతు

మెట్ట ప్రాంతాల్లో వర్షాధారంగా రైతులు చెరకు సాగు చేస్తున్నారు. సాధారణంగా జూన్, జులై నెలల్లో వర్షాధారంగా సాగు చేస్తుంటారు. సరైన వర్షలు లేకపోవడంతో ఆగస్టు నెలలో కూడా నాటుతున్నారు. వర్షాధారంగా నాటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి వివరించారు.

చెరకులో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నాట్లు వేస్తున్న రైతులు 87ఎ298, 93ఎ145, 97ఎ85, 20001ఎ63, 83ఎ30, కోటి8201, 2000ఎ56 ,2000ఎ225 రకాలు నాటుకోవాలి. ఎకరాకు 20వేల మూడు కళ్ల ముచ్చెలు నాటాలి. ముదురు గెడల నుంచి విత్తనాన్ని సేకరించాలి. ముచ్చెలను పదిశాతం సున్నపు నీటిలో గంట సేపు నానబెట్టి నాటుకుంటే మొలకశాతం పెరుగుతుంది. నాటిన మూడు రోజులలోపు ఎకరాకు రెండు కిలోలు అట్రజిన్ లేదా మెట్రిబ్యుజిన్ 600 గ్రాములు 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. 1.25 టన్నుల చెరకు చెత్తను వరుసల మధ్య పల్చగా కప్పాలి. దీనివల్ల తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. కలుపు ఉధృతి తగ్గుతుంది. పీక పురుగును చాలా వరకు నివారించవచ్చు. ఇప్పటికే నాట్లు వేసిన తోటల్లో కలుపు సమస్య మొదలైంది. నివారణకు మెట్రిబ్యుజిన్ 400 గ్రా., 2,4-డి సోడియం సాల్టు 800 గ్రాములు, 200 లీటర్లు నీటిలో కలిపి చెరకు నాటిన 45 రోజులలోపు వరుసల మధ్య పిచికారి చెయ్యాలి.

కలుపు మందులతో– జాగ్రత్తలు: కలుపు మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. లేకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. కలుపు మందులు పిచికారి చేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. ఎరువులతో కలిపి వాడకూడదు. సిఫారసు లేనిదే 2, 3 మందులు కలిపి పిచికారి చెయ్యకూడదు.

– న్యూస్‌టుడే, అనకాపల్లి

తమలపాకు సాగుకు మేలైన రకాలు

తమలపాకు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. తమలపాకులను తీగ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేస్తారు. వీటిలో తెల్లాకు(కపూరి రకం), బంగ్లా, కారపు ఆకు, దేశవాళీ, మితాపాన్ రకాలున్నాయి.

తెల్లాకు రకం: ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు అధికంగా వస్తాయి. పలుచగా, లేతాకుపచ్చ రంగులో ఆకులు అండాకారంలో ఉంటాయి. సువాసన కలిగి నోట్లో వేసుకోగానే కరిగిపోయినట్లు అనిపిస్తాయి. బూజు తెగుళ్లను తట్టుకుంటాయి. ఎండు, కుళ్లు తెగుళ్లను, నీటి ఎద్దడిని తట్టుకోలేవు. చల్లని వాతావరణంలో ఈ తోటలు పెరగవు.

కారపాకు: ఇందులో చిట్టికమ్మరి, గుడ్డుకమ్మరి, వేంపల్లి కారపాకు తదితర రాకాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో వీటిని పండిస్తున్నారు. వీటి ఆకులు మందంగా ముదురాకుపచ్చ రంగులో హృదయాకారంలో ఉంటాయి. ఈ రకాలకు కవటలు తక్కువగా వస్తాయి. వీటి తీగలు కూడా కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల రసంలో ఎక్కువగా యూజినాల్ ఉంటుంది. అందువల్ల ఆకులు కారంగా, ఘాటుగా, లవంగాల రుచిని కలిగి ఉంటాయి. ఇది తెల్లాకు రకం కంటే తక్కువ దిగుబడినిస్తాయి. ఈ తోటలను ఐదు నుంచి 10 సంవత్సరాల వరకు ఉంచుతారు. కొన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటాయి.

బంగ్లా రకం: ఈ రకాన్ని ఎక్కువగా పశ్చిమబంగ, ఒడిశా, మధ్యప్రదేశ్‌ల్లో కృత్రిమంగా నిర్మించిన పందిళ్లపై పెంచుతున్నారు. వీటి ఆకులు కూడా లేతాకుపచ్చ రంగులో పెద్దవిగా, మందగా హృదయాకారంలో ఉంటాయి. వీటి ఆకుల్లోని రసంలో యూజినల్ తక్కువగా ఉంటుంది. కారం తక్కువగా ఉంటుంది. నీటి ఎద్దడిని తట్టుకుంటాయి. ఈ తోటలను ఎక్కువ సంవత్సరాలు పెంచవచ్చు. ఇవి కొన్ని తెగుళ్లను తట్టుకుంటాయి.

దేశవాళీ రకం: ఈ రకాన్ని బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు పెద్దవిగా అండాకారంలో ఉండి ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటి తీగలు కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల్లోని రసంలో కొద్దిగా అనిటోల్ ఉంటుంది. అందువల్ల రుచిగా ఉంటుంది. దిగుబడి మధ్యస్తంగా ఉంటుంది.

మితాపాన్: పశ్చిమబంగలోని మిడ్నపూర్ జిల్లాలో మాత్రమే ఈ రకాన్ని పండిస్తున్నారు. అన్ని రకాల కంటే ఈ ఆకులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఆకుల్లోని రసంలో అనిటోల్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తియ్యగా, రుచిగా ఉంటాయి. ఆకులు, పెద్దవిగా, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో ఉండి అక్కడక్కడా పసుపు పచ్చని మచ్చలు కలిగి హృదయాకారంలో ఉంటాయి. తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తుంటాయి. కనుక జాగ్రత్తగా పెంచాలి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరి జిల్లా)



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు

★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు

★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: 11 సెప్టెంబరు

★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562

★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్ష విధానం:

★ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.

★ మెయిన్ ఎగ్జామినేషన్: రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.

★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.

★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15

★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: **5 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✻ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)

✻ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్

✻ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.

★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీజీడీబీఎం తోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: **11 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.

★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.

★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).

★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.

★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).

★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.

★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.

★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.

★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).

★ మెస్ సూపర్‌వైజర్ - 1.

★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20

★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5

★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2

★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.

★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్

★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).

★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.

★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.

★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.

★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.

★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.

★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: **2 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.

★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).

★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).

★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.

★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.

★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).

★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: **31 ఆగస్టు**

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ప్రవేశాలు — యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.

★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.

★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.

★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు

★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.

★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: **11 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.

★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.

★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: **22 సెప్టెంబరు**

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$ 4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7 4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15 4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64 4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134 4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000 4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350 4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950 4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40 4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60 4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000 3) Rs.3,500 4) Rs.3,800 5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56 4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90 4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110° 4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58 4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T

R < Y; U ≥ E

C > R < Y

Y > R ≤ E ≤ U

C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True

II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True

II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S

C ≤ B > Z

P ≥ R = B > Z

Z < R = B ≤ S

C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True

II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left ↑Q ↑R ↑T ↑X ↑U ↑P ↑W ↑V ↑S Right

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔✕ II. ✕✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

హాయ్! బుజ్జీ!!



ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహాం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?
రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపల్లి నవచరణ రాయుడు, గొల్లవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?
వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్ర్తన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

చిలిపి ప్రశ్న



వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి



జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.


- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W



సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవి:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కాట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!



వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు..వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు..శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు.. అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది.. పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు.

- ఈనాడు,తిరుపతి

ఐకమత్యమే మహా బలం





అధినాయక వందనం: జాతీయ పతాకానికి ముఖ్యమంత్రి వందనం



సాహసమే ఊపిరిగా...

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు